నిర్ణయించిన ధరలే వసూలు చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సచివాలయాలలో ధ్రువపత్రాల కోసం ప్రభుత్వం నిర్ణయించిన ధరలు మాత్రమే వసూలు చేయాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయాలలో ధ్రువపత్రాల కోసం ఎక్కువ నగదు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దరఖాస్తుదారులకు నిర్దేశించిన సమయంలో పత్రాలు అందించాలని, సచివాలయాలలో ప్రభుత్వ ఫీజులు పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

60వేలకు పైగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తీవ్రంగా నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గం నుంచి సేకరించిన 60 వేల పైచిలుకు సంతకాల ఫార్మ్ ను యర్రగొండపాలెంలోని ఎమ్మెల్యే పార్టీ కార్యాలయం నుండి యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన జెండా ఊపి ఒంగోలు హెడ్‌క్వార్టర్‌కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

విశాలాంధ్ర-పీసీపల్లి : కాయదశలో ఉన్న పంటలకు రైతులు తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో ఎన్ రంగా కృష్ణ తెలిపారు. బుధవారం వెంగళాపురం గుదేవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతుల పంటలను పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కాయ దశలో కాయతొలుచు పురుగు, మచ్చలపురుగు ఆశిస్తాయన్నారు. దీనికోసం రైతులు మందులు వాడాలన్నారు. రైతు పెట్టుబడి సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం 21వ విడత పిఎం కిసాన్ కింద రూ 2 వేల రూపాయలు రైతుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందని అర్హత ఉండి నగదు జమ కాని రైతులు గ్రీవెన్స్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు మినుము పంటలో ఆకులు తెల్లగా మారుతున్నట్లయితే ఫెర్రస్ సల్ఫేట్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. వరి ధాన్యం ప్రభుత్వం మద్దతు ధర క్వింటాకు రూ.2369 ప్రకటించిందని తెలియజేశారు. 17 శాతానికి మించి తేమ శాతం ఉండరాదని తెలియజేశారు. విఏఏలు రైతులు పాల్గొన్నారు.

వంగపాడులో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలంలోని వంగపాడు మరియు గురవాజిపేట గ్రామ రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలలో సాగు చేస్తున్న కంది,శనగ, వరి,మినుము పంటలను పరిశీలించటం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీ షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ కంది పంటలో మచ్చల పురుగు నివారణకు క్లోరోఫారిఫాస్ 2.5 మీ.లీ, వేప నూనె 5 మీ.లీ.ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకొని పురుగులను నివారించుకోవచ్చు అని తెలిపారు. అదే విధంగా ఉద్యాన శాఖ అధికారి పి.విష్ణు ప్రియ మాట్లాడుతూ మిరపలో తామర పురుగు నివారణకు జిగురు అట్టలను పెట్టుకోవాలని తెలిపారు. డ్రిప్, స్ప్రింక్లర్లు రాయితీపై అందిస్తున్నామని రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రవి, యం.నవ్య, పశుసంవర్ధక సిబ్బంది ఏ.నరేంద్ర, గ్రామ నాయకులు రమేష్ రెడ్డి, సూర్య నారాయణ పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మానుకోవాలి

విశాలాంధ్ర - దర్శి : దర్శి పట్టణంలోస్థానిక శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తీవ్రంగా నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగాదర్శి నియోజకవర్గం నుంచి సేకరించిన 60 వేలపై చిలుకు సంతకాల ప్రతులను జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నుండి జెండా ఊపి ఒంగోలు హెడ్ క్వార్టర్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లు మాజీ ఎంపిపిలు మాజీ ఎఎంసి చైర్మన్ కె.రెడ్డి దర్శి పట్టణ బిసి సెల్ అధ్యక్షులు ఆవుల నాగయ్య, దుగ్గిరెడ్డి, నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, పాల్గొన్నారు.

ఉత్సాహంగా 5 కే రన్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని చదలవాడ నుంచి నాగులపులపాడు బస్టాండ్ వరకు మానవ హక్కు దినోత్సవ సందర్భంగా 5కె రన్‌ను ఎంపీడీవో తెల్ల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా బతకడానికి రాజ్యాంగం హక్కులను ప్రసాదించిందని, ఎదుటివారి హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో ఒత్తిడి కారణంగా ప్రజలు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఒత్తిడిని జయించవచ్చు అని అన్నారు. అనంతరం ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్, మండల సెక్రెటరీ కాకర్ల చిన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, ఏపీవో, ఏపీఎం, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నందిగామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు కార్పొరేషన్ సిబ్బంది సేవలు ప్రశంసనీయం

ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

విశాలాంధ్ర-ఒంగోలు : మొంథా తుపాను సమయంలో ఒంగోలు నగరపాలక సిబ్బంది చేసిన సేవలు కారణంగానే ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఒంగోలు నగరం సురక్షితంగా ఉందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పేర్కొన్నారు. తుపాను సమయములో ఒంగోలు నగరపాలక సంస్థ తరపున విశేష సేవలు అందించిన సుమారు 230 మందికి (శానిటరీ వర్కర్స్ 100 మంది, ఇంజనీరింగ్ వర్కర్స్ 33 మంది, సచివాలయ సిబ్బంది 82 మంది, ఆఫీస్ సిబ్బంది 25 మందికి) బుధవారం స్థానిక బాలాజీ తిరుపతిరావు కల్యాణమండపం నందు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు చిరు సత్కార సభ చేయటం జరిగినది. ఈ సభకి ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ అధ్యక్షులుగా వ్యవహరించటం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొంథా తుపాను సమయంలో నగరపాలక సంస్థ సిబ్బంది ముఖ్యంగా శానిటరీ వర్కర్స్ మరియు సచివాలయ సిబ్బంది లింగ భేదం లేకుండా ప్రతిఒక్కరు వారి కుటుంబాలని సైతం లెక్కచేయకుండా విపత్కర పరిస్థితుల్లో అందించిన సేవలు ఎంత చెప్పినా తక్కువ కనుక సీఎం ఆదేశాల మేరకు ఈ రోజు వారికి చిరుసత్కారంతో పాటు ప్రశంస పత్రం మరియు నగరపలక సంస్థ తరుపున విశేష సేవ అందించిన 150 మంది వర్కర్స్‌కి నిత్యావసర వస్తువులను అందించటం జరిగుతుంది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా అదే నిబద్ధత పని చేసి మన ఒంగోలు నగరంని క్లీన్ ఒంగోలు గ్రీన్ ఒంగోలు నగరంగా రూపొందించాలి అని పిలుపునిచ్చారు. ఆ తరువాత ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ మంత తుపాను సమయంలో మీరు చేసిన పనుల వల్లే నాకు కానీ, కమిషనర్‌కి కానీ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవటం జరిగింది అని తెలిపారు. వర్కర్స్ యొక్క వెల్ఫేర్ కోసం ఇక మీదట ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయటం జరుగుతుంది అని తెలిపారు. అలానే జనవరి చివరి నాటికి నగరపాలక సంస్థలో పని చేసే పరారీ శానిటరీ వర్కర్స్‌కి ఐడెంటిటీ కార్డ్ అందచేస్తాము అని, వారు వారి అనారోగ్య కారణాలతో ఏది అయినా హాస్పిటల్‌లో చూపించినప్పుడు వారికి కొంతమేర డిస్కౌంట్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు అని తెలిపారు. ప్రతి వర్కర్ కూడా వారి ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలి అని సూచించారు. శానిటరీ వర్కర్స్ పనిచేస్తున్నప్పుడు వారికి గ్లోవ్స్, బూట్లు ఇవ్వమని నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగరప్లక సంస్థ కమీషనర్ కె వెంకటేశ్వర రావుతో పాటు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దనరావు, ఓడా చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, అసిస్టెంట్ కమీషనర్ రాంభూపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు రవితేజ, అంబూరి శ్రీనివాస్, చింతపల్లి గోపి, శేషయ్య, పసుపులేటి శ్రీనివాస రావు, నరసయ్య, అంబటి ప్రసాద్, చంద్ర, నగరపాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వ పాలన

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం :

వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన నేపథ్యంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి ఈ ప్రాంత ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. అందులో భాగంగా ఎమ్మెల్యే కందుల బుధవారం సాయంత్రం పట్టణంలోని 10వ వార్డులో పర్యటించారు. ఎమ్మెల్యే కందులకు వార్డు మహిళలు హారతితో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్కాపురాన్ని జిల్లాగా చేయాలని 65 రోజుల పాటు పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన కార్యక్రమం చేపట్టినప్పటికీ నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెడచెవిన పెట్టారని విమర్శించారు. ఈ ప్రాంతంలోని ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే వైసీపీ ప్రభుత్వం పరిగణించిందని విమర్శించారు. ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఇస్తానని నాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఎన్డీఏ కూటమి నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని అందులో భాగంగా పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం పట్ల పలు సార్లు సమావేశాలు నిర్వహించి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అంశాల పట్ల అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేయడం జరిగింది. రాష్ట్ర నీటి పారుదల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు ఇప్పటికే రెండు మూడు దఫాలుగా ప్రాజెక్టును సందర్శించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురాన్ని జిల్లాగా చేస్తే దాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు అసందర్భంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మార్కాపురం జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి ఏ మాత్రం లేదని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విమర్శించారు. ఈ సమావేశానికి పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం అధ్యక్షత వహించగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, డాక్టర్ ఎస్‌కె మౌలాలి పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించటం దుర్మార్గం

అన్నా రాంబాబు

విశాలాంధ్ర-మార్కాపురం :

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ముగింపు కార్యక్రమం బుధవారం రాత్రి ముగిసింది. పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్‌కె సలీం ఆధ్వర్యంలో 20వ వార్డులో కోటి సంతకాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జ్ అన్నా రాంబాబుకు ఎస్‌కె సలీం ఆధ్వర్యంలో భారీ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం సభలో అన్నా రాంబాబు మాట్లాడుతూ వైద్య విద్యను పేదలకు అందించాలన్న మహోన్నతమైన ఆశయంతో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గతంలో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి 17 మెడికల్ కళాశాలలను ఒకేసారి తీసుకొచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. నాటి ప్రభుత్వం మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నుండి అన్ని రకాల అనుమతులను తీసుకొని రావడమే కాకుండా అందుకు సంబంధించి భూములను కేటాయించి అందులో భవనంలను కూడా నిర్మించడం జరిగిందని అన్నారు. దాదాపు 70 శాతం నిర్మాణ పనులు పూర్తయి చివరిదశలో ఉన్న మెడికల్ కాలేజీలను నిర్దాక్షిణ్యంగా ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే ఎన్డీఏ కూటమి ధ్యేయం అని పదేపదే ప్రకటించే ఎన్డీఏ కూటమి ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, ఆయన అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీలన్ని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడం జరుగుతుందని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌ఆలీబేగ్, పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనుమారెడ్డి, మునిసిపల్ చైర్మన్ సీహెచ్ బాలమురళీకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు గుంటక చెన్నారెడ్డి, రవిచంద్ర,శేషయ్య పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు సాధించాలి

ఎంఈఓ రాజాల కొండారెడ్డి

విశాలాంధ్ర-సిఎస్‌పురం : ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ ఇన్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రమాణాలు ఖచ్చితంగా సాధించాలని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి రాజాల కొండారెడ్డి సూచించారు. 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలను అందుకోవడంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. బేస్ లైన్ ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యార్థులు అభ్యసనస్థాయిలను గుర్తించి 3 విభాగాల విద్యార్థులను గుర్తించాలి 75 రోజులు కార్యక్రమం అమలు తర్వాత మరొకసారి సర్వే నిర్వహించి సాధించిన విద్యా పురోగతి స్థాయిలను పరిశీలిస్తామన్నారు. వచ్చే ఏడాది మార్చి 24వ తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం మాత్రమే చేపట్టాలన్నారు.

ఇప్పటికే ఉపాధ్యాయులకు 6 రోజుల ఎఫ్ఎల్ఎన్ శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఉపాధ్యాయులు విద్యార్థులలో కనీస ఎఫ్ఎల్ఎన్ ప్రమాణాలు కచ్చితంగా సాధించాలని సూచించారు సిఆర్పిలు క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు ఎంఈఓలు ప్రతిరోజు పాఠశాల వారీ ఎఫ్ఎల్ఎన్ అభ్యాసన కార్యక్రమాల అమలును పర్యవేక్షించాల్సి ఉంటుందని తెలిపారు. వెలిగండ్ల ఎంఈఓ డి రామిరెడ్డి, సీఆర్పీలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దర్శిని మార్కాపురం జిల్లాలోనే ఉంచాలి

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అలాగే దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలోనే కలపాలని కోరుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి నెల్లూరు జిల్లా పార్టీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి జిల్లా రెవెన్యూ ఆఫీసర్ చిన్న ఓబులేసుకు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో భాగంగా ఉన్న దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలని ఆ నియోజకవర్గంలోని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా దొనకొండ, కురిచేడు మండలాలకు నూతనంగా ఏర్పాటు కానున్న జిల్లా కేంద్రమైన మార్కాపురం అతి సమీపాన ఉందని ఆయన అన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే నూతన జిల్లాలను ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా దర్శి నియోజకవర్గాన్ని కూడా మార్కాపురం జిల్లాలో కలపాలని అప్పుడే ఈ ప్రాంతానికి కొంతవరకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. పశ్చిమ ప్రాంతంలో వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం ఏ మాత్రం లేదని మరోవైపు పారిశ్రామికంగా కూడా పూర్తిగా ఏమీ లేని ప్రాంతమని ఆయన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గం అంతర్భాగంగా ఉంటే అంతోఇంతో పారిశ్రామికంగా వృద్ధి చెందే అవకాశం ఉందనుకుంటున్న దొనకొండ ప్రాంతం మార్కాపురం జిల్లాలో ఉంటే కొంతవరకైనా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని జంకె వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు జీసీహెచ్ ధర్మానాయక్ పాల్గొన్నారు.

అంబాపురంలో స్క్రబ్ టైపస్ కేసు నమోదు

- ఒంగోలు 'రిమ్స్'లో చికిత్స పొందుతున్న మహిళ
- స్పందించిన వైద్యాధికారులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వాగుమడుగు పంచాయతీలో గల అంబాపురం గ్రామంలో ఓ మహిళకు స్క్రబ్ టైపస్ కేసు నమోదైనట్లు వైద్యాధికారి కే.సురేఖ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆమె ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ వైరస్ వలన ప్రాణాపాయం ఉండదని మెరుగైన వైద్యం అందిస్తే నయమవుతుందని అన్నారు. గ్రామాలలో పొలాల్లో వ్యవసాయ పనులకు వెళ్లిన చోటా ఆ పురుగు కుడితే ఈ వైరస్ సోకుతుందని అ పురుగుకుట్టడం వల్ల తీవ్ర జ్వరము, ఒళ్ళు నొప్పులు కొట్టినచోట దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటాయని, వ్యవసాయ పనులకు వెళ్లిన చోట ఆ పురుగు కుట్టకుండా చూసుకోవాలని కోరారు. స్పందించిన డాక్టర్ విజయకుమార్ రెడ్డి హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి ఎంపీడీవో ఈశ్వరమ్మ యు ఆర్ డి శ్రీదేవిలు అంబాపురం గ్రామానికి వెళ్లి మహిళా గృహ పరిసరాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కుటుంబ సభ్యులకు సూచనలు సలహాలు చేశారు.

చీమకుర్తి గ్రానైట్ క్వారీలను సందర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర- చీమకుర్తి: చీమకుర్తిలో గ్రానైట్ క్వారీలను ఎస్ఎన్ పాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ తో కలిసి సందర్శించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు. ప్రకాశం జిల్లా ఆదాయం ఉన్నదైనటువంటి ముఖ్యమైన పరిశ్రమ గ్రానైట్ పరిశ్రమని అలాంటి పరిశ్రమను ఈరోజు చూడటానికి విచ్చేశానని ఇది ప్రజలకు ఇబ్బంది లేకుండా వారు పొల్యూషన్ రూల్స్ ను పాటిస్తూ గ్రానైట్ వెలుగు తీసుకోవాలని ఓనర్స్‌కు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న మైనింగ్ డిడి రాజశేఖర్,స్థానిక రెవిన్యూ అధికారి బి.బ్రహ్మయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడికి రాష్ట్రపతి అవార్డు

రాజశేఖర్ రాజుని సన్మానించిన ప్రజా సంఘాల నాయకులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి ప్రాంతానికి చెందిన పొదిలి రాజశేఖర్ రాజు జల సంరక్షణలో 2024 సంవత్సరానికి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పొట్టి శ్రీరాములు కాలేజీ నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజశేఖర్ రాజుని ఘనంగా సన్మానించారు. ఈయన గుంటూరు జిల్లాలో విద్యార్థి దశలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడిగా పనిచేసి అప్పట్లోనే విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన వ్యక్తి. స్వఛరేద సంస్థ ద్వారా దాదాపు 200 పైగా వాటర్ షెడ్యూల్ ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననాలు పొందిన వ్యక్తి. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో నీటి కొరతగా ఉన్న గ్రామాల్లో ప్రజలను ఒప్పించి ఎంతో కష్టపడి వాటర్ షెడ్యూల్ ని ఏర్పాటు చేశారు. ఇందు ఫలితంగానే ప్రభుత్వం గుర్తించి 2024 సంవత్సరానికి గాను రాష్ట్రపతి అవార్డు రైతుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ చేతుల మీదగా అవార్డు అందుకోవటం గర్వకారణంగా ఉందని. అదే సూర్తే తోటి ప్రతి ఒక్కరు సమాజానికి ఉపయోగపడేలా దివైఎఫ్ఐ గాని ఎస్ఎఫ్ఐ గాని సిపిఎం గానీ మానవత సంస్థలు గాని లైన్స్ క్లబ్బులు గాని సమాజంలో ఉపయోగపడాలని ఆయన అన్నారు. ఈ సందరరేగా పొదిలి రాజశేఖర్ రాజుని మాజీ డివైఎఫ్ఐ. ఎస్ ఎఫ్ ఐ. సిపిఎం. ప్రజాసంఘాల. నాయకులు ఘనంగా సన్మానించారు.సన్మానించిన వారిలో మాజీ డివైఎఫ్ఐ నాయకులు తాండవ రంగారావు.సందు వెంకటేశ్వరరావు.ఉప్పుటూరి నాగరాజు.డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కేవీ పిచ్చయ్య. డివైఎఫ్ఐ నాయకులు బిజ్జం శ్రీనివాసులరెడ్డి.ఎస్ఎఫ్ఐ నాయకుడు అభి.ఎల్ఐసి నాయకులు రాగి పిండి రామకోటిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల వేడుకలకు షేక్ గౌస్‌కు రాష్ట్రపతిభవన్ ఆహ్వానం

విశాలాంధ్ర-సి ఎస్‌పురం : అంతర్జాతీయ మానవ హక్కుల వేడుకల్లో పాల్గొనేందుకు మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామమునకు చెందిన రాష్ట్ర నవోదయ మానవ హక్కుల సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ గౌస్‌కు రాష్ట్రపతి భవన్ నుంచి అధికారిక ఆహ్వానం అందింది. ఢిల్లీలోని ఒన్ భారత్ మండపం ఆడిటోరియంలో జరగనున్న ఈ వేడుకలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. డాక్టర్ షేక్ గౌస్ నవోదయ మానవ హక్కుల సంస్థ అధ్యక్షుడిగా చిన్న వయస్సు నుంచే మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక సేవలలో ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రధాన కార్యదర్శి నిషిత్, ప్రత్యేకంగా ఈమెయిల్ ద్వారా ఆహ్వానం పంపి అభినందనలు తెలిపారు.మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు సదస్సులు నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి రంగాల్లో డాక్టర్ గౌస్ చేస్తున్న కృషి దేశస్థాయిలో గుర్తింపుపొందింది. ఈ నేపథ్యంలో ఆయనకు అంతర్జాతీయ వేదికపై చోటు దక్కడం గర్వించదగ్గ విషయమని, దేశవ్యాప్తంగా విశిష్ట సేవలు చేస్తున్న మానవ హక్కుల సంస్థ ను గుర్తించి వేడుకలలో పాల్గొనే కార్యక్రమానికి ఆహ్వానం అందుకోవడం డాక్టర్ గౌస్ మండలానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ షేక్ గౌస్ మాట్లాడుతూ రాష్ట్రపతి భవన్ నుంచే ఆహ్వానం రావడం నా జీవితంలో అరుదైన గౌరవం. ఈ గుర్తింపే నాకు మరింత సేవ చేయాలనే స్ఫూర్తిని ఇస్తోందని అన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

ఏపీడీ నీల కంఠారెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మహిళలు చైతన్యవంతులై అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి చెందాలని ఏపీడి నీలకంఠారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో రెండవ రోజు బుధవారం జరిగిన విజన్ బిల్డింగ్ మోడల్ ఎంసీఎల్ఎఫ్ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని, గ్రామాలకు సంబంధించి నా మెరుగైన వస్తువులు కల్పించే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రానున్న ఐదేళ్లలో ఏ ఏ కార్యక్రమాలు చేపట్టాలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు చేశారు . ఈ కార్యక్రమంలో ఐబీడీపీఎంలక్ష్మిరెడ్డి, మాస్టర్ ట్రైనర్ రమేష్, ఏపిఎం బి సుధాకర్, సీసీలు సాయిలు, రమేష్ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వై ఈశ్వరమ్మ, అకౌంట్‌లు నాగమణి ,అరుణ గ్రామ ఐక్య సంఘాల ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

'అగ్నివీర్' ఉద్యోగానికి
నేతాజీ ఇనిస్టిట్యూట్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-మార్కాపురం : భారత వాయు సేన వారు మంగళవారం విడుదల చేసిన అగ్నివీర్ వాయు ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణంలోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ నందు శిక్షణ పొందిన పుచ్చకాయల వెంకట శివ నాగరాజు (రోల్ నంబర్ : 2608989118) అగ్నివీర్ వాయు ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి తెలిపారు. ఉద్యోగానికి ఎంపికైన నాగరాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10వ స్థానంలో ఆల్ ఇండియా లెవెల్లో 247 స్థానంలో ఎంపిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన నాగరాజుకు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బ ృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణీంద్ర రెడ్డి, వీరభద్రారెడ్డి, రమణారెడ్డి,రాజశేఖర్, అభినందనలు తెలిపారు.

గోకులం షెడ్డులను
పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలి

సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి

విశాలాంధ్ర-పామూరు : రైతులు పక్షపాతిగా ఎన్డీఏ కోటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామి రెడ్డి అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలములోని వగ్గంపల్లి పంచాయతీ పరిధిలోని భూమిరెడ్డిపల్లి, నిమ్మ చెట్ల పల్లి గ్రామాలలో పశుపోషకులకు మంజూరైన గోకులం షెడ్ ల నిర్మాణమునకు భూమి పూజ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పశు పోషకుల అభివృద్ధికి మంజూరు చేసిన గోకులం షెడ్ లను సద్వినియోగించుకొని పాడి పరిశ్రమ ద్వారా ఆర్థిక అభివ ృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, బిజెపి కనిగిరి నియోజకవర్గం కొండిశెట్టి వెంకటరమణయ్య, తుపాన్ రెడ్డి, పుట్లూరి మాల కొండయ్య, రాగి పిండి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌కు కుర్చీలు బహూకరణ

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలకు బుధవారం పాఠశాల పూర్వ విద్యార్థులు కొర్రపాటి ప్రసాద్, శోభన, వెలగపూడి వాసవి, బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు పాఠశాలకు 21 వేల విలువగల కుర్చీలను ప్రధానం చేశారు. వీరందరికీ ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బినిడి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలకు
రూ.10వేల విరాళం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : క్రిస్మస్ పండగ సందరేగా సివి క్రిస్మస్ నిర్వహించుకునేందుకు, బుధవారం పాస్టర్ల మండల పరిధిలోని సెమీ క్రిస్టమస్ వేడుకలకు పదివేల రూపాయలను మండల పాస్టర్లకు సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ షేక్షావలి బుధవారం సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ కార్యాలయంలో పదివేల రూపాయలు అందజేశారు. యూనియన్ అధ్యక్షులు పూర్ణకంటి జేమ్స్. బిఎస్ అగస్టిన్. సిహెచ్ గంగయ్య, ఎస్ ఏసన్న, వై రాజు.,శ్రీరామ్ పాల్గొన్నారు.

పిడుగు మంగమ్మకు 'ఆకుపాటి' నివాళి

విశాలాంధ్ర-పామూరు : సిఎస్‌పురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో విశ్రాంత కలెక్టర్ పిడుగు బాబురావు మాతృమూర్తి పిడుగు మంగమ్మ ఇటీవల మృతి చెందాకె, బుధవారం జరిగిన దిశ దిన కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని ఆమె చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు.

విద్య, వైద్యం వ్యాపారమైతే తీరని నష్టం

మాజీ ఎమ్మెల్యే కదిరి, దద్దాల నారాయణ

విశాలాంధ్ర-కనిగిరి :

బుధవారం వైయస్సార్ పార్టీ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణలు వ్యతిరేకిస్తూ కోటిసంతకాల సేకరణలో భాగంగా కనిగిరి నియోజకవర్గంలో సేకరించిన సంతకాలను ప్రత్యేక వాహనంలో జిల్లా కేంద్రమునకు తరలించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాన్ని దద్దాల నారాయణ యాదవ్ కదిరి బాబురావులు జండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీతో వైయస్సార్ విగ్రహం వద్దకు చేరుకొని వైయస్సార్‌కు నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్య, వైద్యం వ్యాపారమైతే పేద, మధ్య తరగతి ప్రజలకు తీరని నష్టమని భావించిన పార్టీ కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలోని కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గంలో గత 45 రోజుల నుండి 135 పంచాయతీలు మరియు మున్సిపాలిటీ 20 వార్డులలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు,జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,కౌన్సిలర్లు, సర్పంచ్లు,రాష్ట్ర, జిల్లా నియోజకవర్గం, మండల్ల, గ్రామ స్థాయి వివిధ అనుబంధ విభాగాల సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి వైఎస్సార్‌సీపీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమ రచ్చబండ కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించి మన కనిగిరి నియోజకవర్గం నుండి 62,030 సంతకాలు సేకరించటం జరిగిందని,ఈపత్రాలను బుధవారంజిల్లా కేంద్రానికి తరలించి, 15 వ తేది తాడేపల్లి కి తరువాత 17 తేదిన జగన్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్ కు అందజేయనున్నట్లు సమావేశంలోతెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణయాదవ్ మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావులతో పాటు వైఎం ప్రసాద్ రెడ్డి, మడతల కస్తూరి రెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, చప్పిడి సుబ్బయ్య, ఓకే రెడ్డి, యక్కండి శ్రీనివాసులరెడ్డి, గజ్జల వెంకటరెడ్డి, గోపవరపు బొర్రారెడ్డి, కల్లూరి రామిరెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు, చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి , కటికల వెంకటరత్నం, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి, వైఎం సరిత, పులి శాంతి, సూరసాని మోహన్ రెడ్డి , పోలక సిద్ధారెడ్డి,డాక్టర్ ఆవుల పులి శ్రీనివాసుల రెడ్డి, సిరుప గోవర్ధన్ రెడ్డి, షేక్ రహీం భాష బైరెడ్డి తిరుపతిరెడ్డి, షేక్ ఫయాజ్, పలుకూరి భాస్కర్, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం కానివ్వం

విశాలాంధ్ర - గిద్దలూరు :

మెడికల్ కాలేజీలను ప్రైవేట్పురం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వపరంగా నడిపించే విధంగా చర్యలు చేపట్టేందుకు వైఎస్ఆర్పిపి చివరి వరకు పోరాటం చేస్తుందని గిద్దలూరు వైఎస్ఆర్పిపి ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా బుధవారం గిద్దలూరు నియోజకవర్గంలో పూర్తి చేసిన 50వేలపై చిలుకు సంతకాల పత్రాలను మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్పిపి ఇంచార్జ్ కె.పి.నాగార్జున రెడ్డి గిద్దలూరు పట్టణంలోని వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం జెండా ఊపి వాహనం ద్వారా జిల్లా కార్యాలయానికి పంపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు వేగినాటి ఓసురా రెడ్డి, మేదూరి వెంకట్ రావు కడప లక్ష్మి వంశీదర్ రెడ్డి గారు,జెడ్పిటీసీ పగడాల శ్రీరంగం సీనియర్ నాయకులు బొర్రా కృష్ణారెడ్డి, సన్నెబోయిన రవికుమార్ యాదవ్ మండల కన్వీనర్లు యెలం మురళీకృష్ణ, యేరువ రంగారెడ్డి, బత్తెం ఓబుల్ రావు, మానం బాలి రెడ్డి మెరిగ రవికుమార్, అన్ని స్థాయిలలో ఉన్నటువంటి అనుబంధ విభాగ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులను పంటల అవసరం మేరకే వినియోగించాలి

విశాలాంధ్ర - వెలిగండ్ల : బుధవారం మొగల్లూరు , మరపగుంట్ల పంచాయతీలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలంపిలుస్తుంది నిర్వహించారు. వ్యవసాయ అధికారిని టి.శిల్ప మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ స్థాయిలో భూమాత రక్షణ కమిటీనీ ఏర్పాటు చేసి భూసార పరీక్షల ఆధారంగా రసాయన ఎరువులను పంటలకు అవసరమైన మేరకు మాత్రమే వినియోగించాలని నేల ఆరోగ్యం దృష్ట్యా సుస్థిర వ్యవసాయాన్ని అవలంబించాలని తెలియచేశారు. ఈ క్రమంలో శనగ, మినుము పంటలు పరిశీలించడం పరిశీలించి అధిక తేమతో కూడిన వాతావరణం వలన మినుము పంటలో బూడిద తెగులు వ్యాప్తి అధికంగా ఉంటుందని తెలియచేశారు. ఈ తెగులు వలన ముదురు ఆకుల మీద తెల్లని బూడిద పొడి లాగా చిన్న చిన్న మచ్చలు ఏర్పడి ఉధృతి పెరిగే కొద్దీ ఆకు పూర్తిగా బూడిదతో కప్పబడుతుందని తద్వారా ఆకులు మొత్తం వాడిపోయి, ఎండిపోవడం కాయల సంఖ్య, గింజ పరిమాణం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. ఈ తెగులు గమనించిన వెంటనే కార్బండిజం ఒక గ్రాము లేదా హెక్సాకోనజోల్ 2 మీ.లీ లేదా ప్రొపికోనజోల్ 1 మీ.లీ చొప్పున లీటరు నీటికి కలుపుకొని 10 - 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకొని తెగులును

నివారించుకోవాలని తెలియచేశారు. పొలంపిలుస్తుంది కార్యక్రమంలో ఎ.ఈ.ఓ.ఎస్.పుల్లయ్య, విఎఎ షేక్ అక్రమ్, వెటర్నరీ అసిస్టెంట్ లు రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు సాగు చేసిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలలోనే విక్రయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు అన్నారు. మండలంలోని వేముల, వేముల బండ గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేముల, వేముల బండ రైతు సేవా కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని రైతులు వరి ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు2389 రూపాయలుగా ధర నిర్ణయించిందన్నారు. ముందుగా రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల వద్ద లేదా ఉద్యానవన సహాయకుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుంటే కనీస గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన వాట్సాప్ నెంబర్7337359375 నంబర్కు మెసేజ్ చేసి పంటను అమ్ము కోనే సదుపాయం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం తిప్పేస్వామి, షేక్ మాసూం బాజీ, రైతులు పాల్గొన్నారు.

కొనకనమిట్లలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో బుధవారం వ్యవసాయ అధికారి కే ప్రకాశరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని కంది పంటను పరిశీలించారు. కంది పంట బెట్టను తట్టుకునేందుకు రైతులు 130 45 కేజీ ఒక ఎకరానికి 1.5 పంటపై పిచికారి చేయాలని, ఈ విధంగా ఐదు రోజులకు ఓసారి పిచికారి చేసినట్లయితే బెట్టను తట్టుకొని అధిక తేమను కాపాడుకోవచ్చునని సూచనలు సలహాలు చేశారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు నవీన్ రైతులు పాల్గొన్నార్ను

లోతైన సముద్రపు చేపలు పట్టే ఓడలు పెంపుపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోస్తా ప్రాంతాలలో లోతైన సముద్రపు చేపలు పట్టే మొత్తం ఓడలు, పెంపుదల, పథకాలు, నిధులు మరియు లబ్దిదారులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు,మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మత్స్య, పశు సంవర్థక మరియు పాడిపరిశ్రమ శాఖామాత్యులు, రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ లేవరాలను వెల్లడించినట్లు తెలిపారు మాగుంట ఒక ప్రకటనలో తెలిపారు. ఎగుమతి కమిటీ అంచనా ప్రకారం దేశంలో ఎకనమిక్ జోన్ పరిధిలో మత్స్య వనరుల దిగుబడి 53 లక్షల టన్నులు కాగా, సముద్రపు 2.31 లక్షల టన్నులని తెలిపారు. ప్రస్తుతం 44.95 లక్షల టన్నుల సముద్ర మత్స్య సంపదను ఉపయోగించుకుంటున్నదని తెలిపారు. లోతైన సముద్రపు చేపల వేట, నిల్వ, అమ్మకం, ఎగుమతి, ఓడలు మొదలగు విషయాలకు సంబంధించి సాంప్రదాయ మత్యకారుల నైపుణ్యాలు మరియు సామర్థ్యాల పెంపుకు ప్రభుత్వం "నేషనల్ పాలసీ ఆన్ ఫిషరీస్ 2017" ని తీసుకొచ్చి పలు పథకాలు అమలుచేయుచున్నదని తెలిపారు. ప్రదాన్ మంత్రి మత్స్య సంపద యోజన తదితర పథకాల క్రింద రూ. 896 కోట్లు ఆర్థిక సహాయాన్ని సాంప్రదాయ మత్యకారులకు ముఖ్యంగా సహకార సంఘాలద్వార అందిస్తుందని తెలిపారు. దేశంలో అండమాన్, నికోబార్, దయ్యు, డామన్, గుజరాత్, ఒడిషా మరియు తమిళనాడు కోస్తా ప్రాంతాలలో లోతైన సముద్రపు చేపలు పట్టే 906 ఓడలకు మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ. 73,440 లక్షలకుగాను రూ.31,209 లక్షలు నిధులు విడుదలకాగా, ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలో 12 ఓడలకు మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ. 960 లక్షలకుగాను రూ.233 లక్షలు నిధులు విడుదల జరిగిందని తెలిపారు. మరియు ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలో 57 సాధారణ పడవల (ట్రాలర్లు) నవీకరణకు మొత్తం ప్రాజెక్ట్ విలువ రూ. 855 లక్షలకుగాను రూ.427 లక్షలు నిధులు విడుదలకాగా, ప్రదానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద 50 ఓడల కొనుగోలు మద్దతు క్రింద మొత్తం ప్రాజెక్టు విలువ రూ. 6,000 లక్షలకుగాను రూ.1,526 లక్షలు విడుదల జరిగిందని తెలిపారు.

విద్యార్థులు ప్రతిభను చూపాలి

విశాలాంధ్ర-పొన్నలూరు :

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జి రాజేంద్ర బాబు ఆధ్వర్యంలో కళాశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి నాయకుడు మండవ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు రాసి మంచి ప్రతిభను కనబరచాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర బాబు మాట్లాడుతూ కళాశాలలో చదివిన ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, ఎంఈఓ రవిచంద్రబాబు, ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

'క్విస్'లో ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్- 2025

- రెండు రోజులపాటు ఉత్సాహంగా నిర్వహణ
- 18 టీమ్‌లకు ఆతిథ్యం ఇచ్చిన యాజమాన్యం
- ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి వీసీ మూర్తి

విశాలాంధ్ర-ఒంగోలు :

కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 గ్రాండ్ ఫినాలె ముగిసింది. ఈ కార్యక్రమానికి ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కళశాల రామానుజన్ సెమినార్ హాల్‌లో మంగళవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు 18 టీమ్‌లకు చెందిన 126 మంది విద్యార్థులు ప్రాబ్లమ్స్ స్టేట్ మెంట్లకు కనుక్కున్న పరిష్కారాలను జ్యూరి మెంబర్లు ఎవాల్యుయేట్ చేసి ఒక్కో ప్రాబ్లమ్ స్టేమ్ మెంట్‌లో ఒక్కొక్కరిని విజేతగా ప్రకటించారు. మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటి స్టేట్ మెంట్స్‌లో ఒక్కొక్కరికి బహుమతి రాగా.. ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్ విభాగంలో మాత్రం రెండు టీమ్ లు బహుమతులను గెలుచుకున్నాయి. హ్యాకథాన్ లో గెలుపొందిన జట్లకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి ఒక్కో టీమ్ కి రూ.1.50. లక్షల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందరేగా గెలుపొందిన జట్టులోని విద్యార్థులకు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు ఇలాంటి హ్యాకథాన్ లు ఎంతగానో ఉపయోగపడతాయని వాళ్లు అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి మాట్లాడుతూ ఇలాంటి హ్యాకథాన్‌లు విద్యార్థులు బుర్రలకు పదును పెట్టేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. కొత్త కొత్త ఆవిష్కరణలకు ఇవి దోహదపడతాయని చెప్పారు. రెండో రోజు వివిధ నోడల్ సెంటర్లలోని పోటీదారులను ఉద్దేశించి కేంద్ర మంత్రి సుకందర్ మజుందార్ మాట్లాడారు. ఈ హ్యాకథాన్ గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి సంబంధించి ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. అనంతరం కొంతమంది విద్యార్థులతో కేంద్రమంత్రి ముచ్చటించారు. వారు చేస్తున్న ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఐసీటీఈ తరఫున నోడల్ ఇంఛార్జ్ డాక్టర్ శృతి భార్గవ చౌబే, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, కన్వీనర్ డాక్టర్ బుజ్జిబాబు, కో- కన్వీనర్ డాక్టర్ కేవీజే భార్గవ్ పాల్గొన్నారు.

36 గంటల పాటు పోటీ :

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ జాతీయస్థాయిలో 60 నోడల్ సెంటర్లలో జరుగుతుండగా వాటిల్లో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒకటి. సాఫ్ట్ వేర్ ఎడిషన్ కి సంబంధించి మొత్తం 36 గంటల పాటు పోటీలు నిర్విరామంగా కొనసాగాయి. నాలుగు ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లపై విద్యార్థులు పరిష్కారాలు కనుగొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రిఫ్రెష్మెంట్స్ గా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు క్విస్ కళాశాల అందించిన ఆతిథ్యంపై సంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగు వంటకాల రుచులు అదుతేంగా ఉన్నాయని వాళ్లంతా చెప్పుకొచ్చారు. 36 గంటల పాలు కోడింగ్ చేసేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసినట్లు పోటీదారులు వెల్లడించారు. ఈ సందర్భంగా క్విస్ యాజమాన్యానికి ఆయా జట్లలోని విద్యార్థులు, మెంటార్లు ధన్యవాదాలు తెలియజేశారు.

హ్యాకథాన్‌లో విజేతలు :

రిచ్ కల్చర్ హెరిటేజ్ అండ్ ట్రడిషన్స్ - శ్రీ కృష్ణ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్, నేతాజి సుభాష్ యూనివర్సిటీ అండ్ టెక్నాలజీ జట్లు మెడ్, బయో, ఎడ్యు టెక్... లక్ష్మీ నారాయణ కాలేజి ఆఫ్ టెక్నాలజీ భోపాల్ జట్టు మిస్ లీనియస్ శ్రీ సాయిరామ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రెన్యూవబుల్ ఎనర్జీ మహావీర్ యూనివర్సిటీ.

పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

సీపీఐ, రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : రైతులు పండించిన ధాన్యం, పత్తి, మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ, రైతు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలో భాగంగా బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు, సహాయ కార్యదర్శులు పాలపర్తి మస్తానావు, సూరిబాబు, సిపిఐ నాయకులు ప్రసాదు, వెంకట్ రెడ్డి, మోహన్ రావు, రమణయ్య, వెంకటయ్య, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

సీపీఐ మండల కార్యదర్శి జీపీ రామారావు

విశాలాంధ్ర-కనిగిరి : రైతులు పండించిన వరి మొక్కజొన్న పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మొంతా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ, రైతు సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గట్టుబాటు ధర కల్పించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనలో భాగంగా కనిగిరిలో స్థానిక తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షేక్ గులాం హుస్సేన్ ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాసింపీరా మహిళా సమాఖ్య నాయకులు షేక్ బషీరా ఏఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర- వెలిగండ్ల: గర్భకోశ వ్యాధుల నివారణ కొరకు పశుపోషకులు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకుని పశువులలో వచ్చి వ్యాధులను నివారణ చర్యలు చేపట్టాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.నరేంద్ర రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని మరపగుంట్ల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ పశువులను పోషిస్తున్న రైతులు వాటికి వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిగిచ్చే చేసిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గైనిక్ కేసులు 27 నట్టల నివారణ 36గా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్.హనుమాన్ సాహెబ్, డాక్టర్ కే.శ్రీకాంత్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ ఎల్ల కొండారెడ్డి, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన 'ఆకుపాటి'



విశాలాంధ్ర-పామూరు రూరల్ : సిఎస్‌పురం టీడీపీ మాజీ మండల అధ్యక్షులు సంగిశెట్టి చిన ముసలయ్య మనవుడు శ్యాందర్శన్ మొదటి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పాల్గొని చిన్నారి శ్యామ్ దర్శన్‌ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

తక్కువ పెట్టుబడితో
అధిక దిగుబడులు సాధించాలి

విశాలాంధ్ర-జరుగుమల్లి : రైతులు వ్యవసాయం సాగు చేస్తూ వివిధ రకాల పంటలు పండించేటప్పుడు సాయిల్ హెల్త్ కార్డులో ఇచ్చినటువంటి ఎరువులు వాడుకోవడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడును సాధించుకోవచ్చని సింగరాయకొండ వ్యవసాయ శాఖ అధికారి నిర్మల కుమారి అన్నారు.పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వరి,శనగ పంటలను ఆమె పరిశీలించారు.వరి నాట్లు వేసుకునే ముందు ఓరి చివర్ల తుంచి నాటుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com గురువారం 11, డిసెంబర్ 2025

వృద్ధాశ్రమానికి ఇన్వర్టర్ బహూకరణ

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని నాగులపాలెంలో గల బృందావనం వృద్ధాశ్రమా నికి తుమాటి సుబ్బారావు, లక్ష్మీకాంతం దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రవాసాంధ్రులు లక్ష్మణరావు, అరుణ దంపతులు సహకారంతో రూ. 20,000 విలువ గల ఇన్వర్టర్ అందజేసి ఉన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోనీ వృద్ధులు యాజమాన్యం దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి పి కుమారి అన్నారు. మండలంలోని చిమటావారి పాలెం, వింజనంపాడు, గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరేగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో రైతులు నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దని, ప్రత్యామ్నాయం గా శనగ, జొన్న, మొక్కజొన్న, కుసుమ మొదలైన పంటలు సాగుచేసుకోవాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర,కాండం తొలుచు పురుగు నివారణ చర్యల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గండు వీర శంకరరావు, గండు గోపి కృష్ణ , విఏఏ జిలానీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ కమాండ్ కంట్రోల్‌ను కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర - బాపట్ల : పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలు, పరిష్కారంపై ఆరా తీశారు. ఆయా శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేస్తున్న తీరు తెన్నులను ఆయన అడిగి తెలుసుకున్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అర్జీలు పునరావృతం గాకుండా, పద్ధతి ప్రకారం పరిష్కారం అయ్యేలా పని చేయాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఎవరూ సొంత నిర్ణయాలు తీసుకోవటం వంటివి చేయరాదని, ప్రభుత్వ నిబంధనలకు తగినట్టుగా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సీపీఓ షాలెమ్ రాజు, మెప్మా పీడి ఆనంద్ సత్యపాల్, తదితరులు ఉన్నారు.

మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించం

ధాన్యం కొనుగోలులో మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతులు ఆర్ఎస్ కెలకు తెచ్చిన ధాన్యానికి ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ అన్నారు. రైతు సేవ కేంద్రాలు, రైతు సహకార సంఘాలు, సంఘాలలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. 461 గ్రామపంచాయతీలలోని రైతు సేవ కేంద్రాలలో 6,500 టన్నుల యూరియా, సొసైటీల వద్ద మరో 4,458టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు.గడచిన మూడేళ్లలో వేమూరు మండలంలో అత్యధికంగా యూరియా వాడకంపై ఆరా తీశారు. కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డులు ఇవ్వాలని, పెద్దవార అధికంగా రుణాలు ఇవ్వాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలపై రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, డివిజన్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కర్షకుల కష్టాల తీర్చండి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : కర్షకులు కష్టాలు పడకుండా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కోరారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు సింగరకొండ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ ధాన్యం, పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని,భూమిలేని కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుఫాను వలన రూ.5500 కోట్లు పైగా నష్టం జరిగితే ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.1000 కోట్ల మేర రైతులకు నష్టం జరిగిందని ఎన్యూమరేషన్ పూర్తి చేసి నెల రోజులైన రైతాంగానికి నష్ట పరిహారం అందించలేదన్నారు.కూటమి సర్కారు ఆధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న ఉచిత పంటల బీమా పథకం ఎత్తివేసి స్వచ్ఛంద పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్ట డంతో బీమా ప్రీమియం భారంగా ఉండటం వలన ఎక్కువ మంది రైతులు బీమా పథకంలో చేరలేక పోయారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం దక్కే అవకాశం లేకుండా పోయింద న్నారు. నిబంధనలు సడలించి ధాన్యం, మొక్కజొన్న,పత్తి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్రప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలన్నారు.భూమి లేని కౌలురైతులందరికి అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు,వ్యవసాయ, ఉద్యాన తదితర అన్నిరకాల పథకాలు అమలు చేయాలన్నారు. మార్కెట్‌లో ధరలు పడిపోయి నష్ట పోతున్న అరటి, నిమ్మ, బత్తాయి రైతులను ఆదుకోవాలన్నారు. మొంథా తుపాను, ఆధిక వర్షాలు,వరదలు మరియు కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు, కౌలురైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీని చెల్లించాలన్నారు. వ్యవసాయ అప్పుల బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు,కౌలు రైతు కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులపై గతంలో ఉన్న సుంకా లను పునరుద్ధరించాలని దేశం నుండి ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేయించాలన్నారు. రొయ్యలు,చేపలకు కూడా మద్దతు ధరల ప్రకటించి ఆక్వా రైతుల నష్టపోకుండా చర్యలు చేపట్టాలని సీడ్ కు, ఫీడ్ కు, విద్యుత్తుకు సబ్సిడీ అందించాలని కోరారు. కూటమి ప్రభుత్వం కర్షకుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని సింగరకొండ తెలిపారు.

పోలేరమ్మ గుడి ప్రాంగణం కొలతలు

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాలతో మండలంలోని పూనూరు గ్రామంలోని పోలేరమ్మ ఆలయం ప్రాంగణం కొలతలను రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం ఎనిమిది సెంట్లు వచ్చినట్లు తెలిపారు.ఆలయం శిథిలావస్థకు చేరటంతో గ్రామ టిడిపి నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తుల సహకారంతోపాటు ప్రభుత్వం సహకరించాలని కోరగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించి కొలతల వేసి ఎండోమెంట్ కింద చేర్పించి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్యేకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాటకొండ వరదబాబు, బత్తుల రాము, వంకాయలుపాటి సుబ్బారావు, దరువూరి వీరయ్య చౌదరి, రాటకొండ కోటేశ్వరరావు,ఈరపనేని వాసు గుమ్మడి సుదీర్, పెంట్యాల వీరబ్రహ్మం, కోటగిరి రామకృష్ణ ,పావులూరు బాబు, పాలపర్తి వీరాస్వామి పాల్గొన్నారు.

పంట అవశేషాలను భూమిలో కలపండి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రస్తుతం పంట కోత అనంతరం రైతులు పంటల అవశేషాలను తగలబెడుతున్నారని వాటిని పూర్తిగా అరికట్టాలని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫారూఖ్ అన్నారు. బుధవారం చెరుకుపల్లి,గుల్లపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వలన వాతావరణంలో కలుషిత వాయువులు కార్బన్డయాక్సైడ్, మిథైన్ నైట్రస్ ఆక్సైడ్ వెలువడి వాతావరణంలో వేడి పెరుగుట ధూళి, పొగ వీటి వలన మానవుల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. అంతేకాకుండా భూమిలో కర్బన శాతం తగ్గటం, భూసారం తగ్గటం, భూమి సామర్థ్యం తరుగుదల, భూమిపై పొర కోతకు గురవుతుందని తెలియజేశారు.అలా కాకుండా పంట అవశేషాలను సద్వినియోగం చేసుకోవడం వలన భూమిలో సేంద్రీయ పదార్థం పెరగటం,ఉదజన సూచిక తటస్థంగా ఉంటాయన్నారు. రైతులు పంట అవశేషాలను సద్వినియోగం చేసుకుని భూసారాన్ని నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి బిడి రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు ఏ కవిత రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

విశాలాంధ్ర - పర్చూరు : ప్రభుత్వ కళాశాలల ను ప్రైవేటీకరణ దిశగా చేస్తున్న ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమాలలో భాగంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని పర్చూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త గాదె మధుసూధన రెడ్డి తెలిపారు. స్థానిక వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలో 65,064 సంతకాలను సేకరించామని, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నాయకులు ,కార్యకర్తలు,అభిమానులు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. పూర్తి అయిన సంతకాల సేకరణ పత్రాలను పెట్టెలలో భద్రపరిచి వాహనాలలో ద్వారా పర్చూరు పార్టీ కార్యాలయం నుంచి జెండా ఊపి ప్రారంభించిన గాదె మధుసూదన్ రెడ్డి, పర్చూరు,చీరాల నియోజకవర్గాల పరిశీలకులు బసవపున్నారెడ్డి పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బొమ్మల సెంటర్ వరకు చేరుకొని దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖరరెడ్డి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వాహనాల్లో బాపట్ల వైసీపీ కార్యాలయానికి కోటి సంతకాల సేకరణ పత్రాలతో బయలుదేరారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు కటారి అప్పారావు, కోట శ్రీనివాసరావు, యద్దనపూడి హరిప్రసాద్,రావూరి వేణుబాబు, దండా చౌదరి, బండారు ప్రభాకర్ రావు, కంచనపల్లి రమేష్, రాంబాబు, మల్లా శ్రీనివాసరావు, లంకా శివ, గుజ్జర్లపూడి చిన్న, దాసరి వెంకట్రావు, ముప్పాళ్ళ రాఘవయ్య, కొల్లా శ్రీహరి తదితరులు ఉన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర - జె.పంగులూరు : పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం రామకూరు నార్నివారిపాలెంలో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులు పొలంలోని అవశేషాలను తగలబెట్టకుండా పొలంలోనే మట్టిలో కలపాలని తెలిపారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని తద్వారా ఎరువులుపై అధిక ఖర్చులు తగ్గించుకోవచ్చుని సమగ్ర యాజమాన్య పద్ధతులు ఉపయోగించుట వల్ల భూసారం పెరుగునని వివరించారు. ఈ సదస్సులో వ్యవసాయ సహాయకుడు సి హెచ్ హరిబాబు, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ముగిసిన కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పేదవారికి వైద్య విద్యను దూరం చేసే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేశారని వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. బుధవారం గుళ్లపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల ముగింపు కార్యక్రమం నియోజకవర్గ నాయకుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలు అధిక ధరలతో అల్లాడిపోతున్నారన్నారు. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన ఖర్చులు రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరుగార్చారని పేదలకు విద్యా వైద్యాన్ని దూరం చేసి వారిని మరింత పేదరికంలోకి నెట్టారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది పేదలు వైద్య విద్యను ఉచితంగా అభ్యసించి రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా వైద్యాన్ని విస్తరించే వారిని అలా చేస్తే జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందని కారణంతో ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసి జేబులు నింపుకుంటున్నారన్నారు. జరుగుతున్న పరిణామాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయానికి వ్యతిరేకంగా రేపల్లె నియోజకవర్గంలోనే 600 వేల పైచిలుకు సంతకాలు సేకరించామని రాష్ట్రవ్యాప్తంగా కోటి 20 లక్షల సంతకాలు పూర్తి చేశామని దీనిని బట్టి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలందరికీ ఆమోదయోగ్యం కాదన్న విషయం గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు.అనంతరం సంతకాలు సేకరించిన పత్రాలను జిల్లా కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యార్లగడ్డ మదన్మోహన్, కరేటి శేషగిరిరావు, ఇంకొల్లు రామకృష్ణ, యార్లగడ్డ రాంబాబు, వీసం లక్ష్మి, దిండి వెంకటరామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యనిర్వాహక సభ్యుడు చినిగే సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

12న మిన్నెకల్లులో ఉచిత మెగా మెడికల్ శిబిరం

విశాలాంధ్ర - సంతమాగులూరు : మిన్నెకల్లు గ్రామ సర్పంచ్ ముప్పాళ్ల శ్రీను బాబు, పెద్దల సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. కాటూరి మెడికల్ కాలేజీ వారి సౌజన్యంతో ఈనెల 12న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు గ్రామ సచివాలయంలో వైద్య, కంటి పరీక్షల శిబిరం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అవసరమైన వారికి ఆర్.బి.ఎస్., సి.బి.పి., ఈసీజీ వంటి పరీక్షలు చేస్తారని చెప్పారు. అలాగే కళ్లకు శుక్లాలు, పొర సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు వివరించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

నీటి పన్ను చెల్లించాలి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు ఆస్తి పన్ను మంచినీటి కుళాయిలు పన్నులు ఖాళీ స్థలాల పన్నులు, ఇతర రకాల టాక్సు, షాపులు అద్దెలు, సంబంధిత యజమానులు ఈ నెలాఖరులోపు చెల్లించాలని రేపల్లె మునిసిపల్ కమిషనర్ కే సాంబశివరావు కోరారు. సకాలంలో పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పుర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

రహదారులకు అభివృద్ధికి ప్రభుత్వం కీలక నిర్ణయం

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గ్రామీణ రహదారులపై దృష్టి పెట్టి రహదారుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. మండలంలోని అనంతవరం నుంచి నేషనల్ హైవే వద్ద గల పిఎస్ 5 వరకు వెళ్లే రహదారి అభివృద్ధికి ఎమ్మెల్యే చొరవ చూపా రు.2.20 కోట్లు రూపాయలతో ఈ రహదారిని అభివృద్ధి చేయుటకు నిధులు మంజూరు చేసినట్లు గ్రామ టిడిపి నాయకులు గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి అధ్వానంగా ఉండటంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళమని, ఎమ్మెల్యే ప్రత్యేక సిఫారసుతో గ్రామీణ రోడ్లకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ గ్రామీణ రోడ్ల బలోపేతం చేసేందుకు చేపట్టిందన్నారు. ప్రధానంగా నిత్యం వాహనాలు తిరిగే గ్రామీణ రహదారుల్లో తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఎమ్మెల్యే ఈ రహదారులను పు:ననిర్మించేందుకు ప్రతిపాదనలు పంపగా వాటిని ప్రభుత్వం ఆమోదించిందన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న పంచాయతీరాజ్ రోడ్ల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కు,ఎమ్మెల్యే ఏలూరికి టిడిపి నాయకులు గుదే తారకరామారావు,కొరటాల వంశీకృష్ణ,నిమ్మల సాంబశివరావు,పోపూరి హనుమంతరావు,పోపూరి సాంబశివరావు, పెరవల్లి ఆంజనేయులు, కొరటాల వీరయ్య చౌదరి, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన

విశాలాంధ్ర - పర్చూరు : విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన ఉండాలని కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పూరిమెట్ల జాన్ బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ హక్కులు,బాధ్యతలు తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు .సంఘం కార్యదర్శి కాసా అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మైనర్ దశలో ఉన్నప్పుడు వాహనాలను నడపరాదని, అట్టివారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని అవగాహన కలిగించారు. సీనియర్ న్యాయవాది మేకా రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మహిళా న్యాయవాది షేక్ రుక్సానా, కళాశాల ప్రిన్సిపాల్ శేషు కుమారి, అధ్యాపకులు ఉన్నారు.

శ్రీ కనకదుర్గ రెస్టారెంట్ అండ్ బార్ పునఃప్రారంభం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాల మోహన్ థియేటర్ ఎదురుగా ప్రముఖ వ్యాపారవేత్త సూరగని చెంచు బాబు ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ రెస్టారెంట్ అండ్ బార్‌ను బుధవారం డాక్టర్ గోరంట్ల సుబ్బారావు చేతుల మీదుగా ఘనంగా పునఃప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సురగాని పండు సీతారామయ్య, యువ వ్యాపారవేత్త సురగాని కుమార్ రాజా పాల్గొన్నారు.

శక్తి యాప్‌పై అవగాహన ప్రచారం

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ ఎయిడెడ్ స్కూల్ పరిధిలో బాలికలు, యువత భద్రతను పెంపొందించేందుకు శక్తి యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం శక్తి టీం నిర్వహించింది.బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో శక్తి టీమ్ ఎస్ఐ హరిబాబు,హెచ్ కె.సుబ్బారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలు, వేధింపులు, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా పోలీసు సహాయం అందించడంలో శక్తి యాప్ ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు. అలాగే "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచారం ద్వారా మాదకద్రవ్యాల ముప్పును విద్యార్థులకు చైతన్యం చేశారు. డ్రగ్స్ అలవాటు చదువు, ఆరోగ్యం, భవిష్యత్తును నాశనం చేస్తుందని యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేటపాలెం ప్రాంతంలో డ్రగ్స్‌పై నిఘాను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అరుణ కుమారి, రామాంజనేయులు, ఇందిరా, శ్రీవిద్య తదితరులతో పాటు చీరాల సబ్‌డివిజన్ శక్తి టీమ్ అధికారులు పాల్గొన్నారు.

మానవ హక్కులను కాపాడుకోవాలి

విశాలాంధ్ర - కొరిశపాడు : ప్రతి మనిషికి సమాజంలో స్వేచ్ఛ జీవించే హక్కు, తన భావ ప్రకటన వ్యక్తం చేసే హక్కు, సమాజంలో గౌరవంగా జీవించే హక్కు, సమాన న్యాయం, వివక్షత లేని విద్య,వైద్యం, కుల మతాల తారతమ్యాలు లేకుండా వివక్షత లేని ప్రతి ఒక్కరికి చేరువైన రోజునే ఆ సమాజం ఆ దేశం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.వి.సాగర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం దిషా ఆధ్వర్యంలో బుధవారం మేదరమెట్ల హెల్ప్‌టిఐ కార్యాలయంలో మహిళలకు ఏర్పాటు చేసిన మానవ హక్కుల అవగాహన కార్యక్రమంలో బివి సాగర్ మాట్లాడుతూ మనం పని చేసే ప్రాంతంలో సెక్స్ వర్కర్స్ పట్ల హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల మానవ అక్రమ రవాణా మహిళా బాధితుల పట్ల హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వారి పిల్లల పట్ల ట్రాన్స్‌జెండర్స్ పట్ల లైంగిక దాడులు హింసకి గురికాకుండా చూడాలని వారి హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యాచారాల కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. అన్ని రకాలుగా సమాజంలో సమానత్వంతో జీవించే హక్కు ఉందని విద్య వైద్యం వారికి సమాన స్థాయిలో అందే విధంగా చూడాలని, జాతి, కుల,వర్గ,లింగ వివక్షత లేకుండా చూడాలని, క్రూరత్వం వెట్టి సేకరించి విముక్తి కలిగించాలని, అప్పుడే ప్రతి వ్యక్తి పూర్తిస్థాయిలో మానవ హక్కులను అనుభవిస్తున్నట్టని ఉల్లంఘన కానట్లని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో హెల్ప్ టిఐ మేదరమెట్ల ప్రోగ్రాం మేజర్ బి దుర్గా సురేంద్ర, వర్కర్ మేదరమెట్ల ఆర్. కృష్ణవేణి, అద్దంకి మార్టూరు వర్కర్లు పి దుర్గా భవాని, బి హర్షిత పి శ్రావణి. వి మల్లేశ్వరి, పీ.ఈలు పాల్గొన్నారు.

మానవహక్కుల పరిరక్షణకు అందరు బాధ్యత వహించాలి

విశాలాంధ్ర - రేపల్లె : మానవ హక్కుల పరిరక్షణ బాధ్యత అందరి పైన ఉందని రేపల్లె మండల న్యాయ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ చెన్ను నాగమల్లేశ్వరరావు అన్నారు. రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం పట్టణంలోని శారద ఐటిఐ కళాశాల నందు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ అధ్యక్షత వహించగా నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం మనకు కల్పించిన ప్రాథమిక హక్కులు తెలుసుకొని వాటిని ప్రతి వ్యక్తి స్వేచ్ఛ సమానత్వంతో పాటు ఆహారం ఆరోగ్యం విద్య వంటి వాటి కూడా నోచుకోలేని కొందరు ఉన్నారన్నారు.మారుతున్న కాలంతో పాటు రాజ్యాంగ బద్ధమైన హక్కుల ముఖ్య ఉద్దేశమైన స్వేచ్ఛ సమానత్వము సౌభ్రాతత్వము సహజ సిద్ధ గౌరవం సమాజంలో తగ్గిపోతూ ఉండటం విచారకరమన్నారు.కులమత వర్గ లింగ భేదాలకు అతీతంగా ప్రజలు హక్కులు కలిగి ఉన్నారని తెలిపారు.ప్రతి వ్యక్తి సమాజంలో బాధ్యతతో మెలగాలని మానవ హక్కులను కాపాడటంతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అప్పుడే మానవ హక్కుల దినోత్సవానికి ఉన్న ప్రాధాన్యత పటిష్టంగా ఉంటుందన్నారు.కళాశాల ప్లేస్మెంట్ అధికారి మంద్రు ప్రసాద్, ప్రిన్సిపల్ శారద, జోస్నా అధ్యాపకులు పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా పరికరాలు వితరణ

విశాలాంధ్ర-కొల్లూరు : పాఠశాల విద్యార్థులు ఆటపాటలలో రాణించాలన్న లక్ష్యంతో విశ్రాంత ప్రదానోపాధ్యాయురాలు క్రీడా పరికరాలను వితరణగా అందజేసినట్లు కొల్లూరు బాలురోన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు జి. రజనీకాంత్ రెడ్డి తెలిపారు. గతంలో కొల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా, ప్రదానోపాధ్యాయురాలుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కొడాలి రాజ్యలక్ష్మి రూ. 16 వేలు విలువైన వ్యాయామ పరికరాలను తయారు చేయించి అందజేశారన్నారు. ఈసందర్భంగా బుధవారం వాటిని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్యక్రమంలో పీడీ పి. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

విశాలాంధ్ర-కొల్లూరు : వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ చేసిన సంఘటన కొల్లూరు మండలపరిధిలోని క్రాపలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం, క్రాపకు చెందిన వృద్ధురాలు తలశల రాజ్యలక్ష్మి తన భర్తతో కలసి నివసిస్తుంది. మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తి ఇంటి తలుపులు తట్టడంతో ఆమె తలుపు తీసింది. ఎదురుగా ఉన్న అగంతకుడు ఆమె మెడలో ఉన్న సుమారు ఐదు నవరసుల బంగారు గొలుసును తెంపుకొని ఉడాయించాడు. గొలుసు చోరీపై వృద్ధురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కొల్లూరు ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీనివాసరావు సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి వృద్ధురాలు నుంచి వివరాలు సేకరించారు.

యానాదులకు నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మొంథా తుఫాను ప్రభావంతో నిలువ నీడ లేక చేతిలో పని లేక కుటుంబాల పోషణ భారమైన యానాది కుటుంబాలను షెఫర్డ్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా కావూరు వినయాశ్రమం కాలువ కట్టపై నివాసం ఉంటున్న 29 కుటుంబాలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ గల నిత్యావసర సరుకులను బుధవారం పంపిణీ చేశారు. కావూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు మండల తాతాజీ చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన సంస్థ సభ్యులను ఆయన అభినందనలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మరింతమంది ముందుకు వచ్చి సాటివారిని ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకులు నాగేశ్వరరావు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ విద్యార్థులకు ఉపకార వేతనాలు

విశాలాంధ్ర - చీరాల టౌన్ : స్థానిక సెంటెన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎల్ఐసి వారి ఉపకార వేతనాలు సాధించినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. ఇటీవల లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వారు ప్రకటించిన జాతీయస్థాయి స్కాలర్‌షిప్ లను సెయింట్ ఆన్స్ విద్యార్థులు కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె,జగీదష్ బాబు తెలిపారు. కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగములో మొదటి సంవత్సము చదువుతున్న విద్యార్థిని దాక్షిణ్య, ఇ.సి.ఇ విభాగం నుండి ఆర్. గీతామాధురి, వి. పావని ప్రియ లు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో ఫస్ట్ ఇయర్ ఇన్ చార్జ్ యస్ అమరనాథ్ బాబు, సి.యస్.ఇ విభాగాధిపతి,డాక్టర్ పి.హరిణి, ఇ.సి.ఇ విభాగాధితి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్.రమణమూర్తి మేనేజర్, అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ సి. సుబ్బారావు. డైరక్టర్, అక్రిడిటేషన్స్ అధ్యాపకులు, విద్యార్థులు అధ్యాపకేతర సిబ్బంది టి. దాక్షిణ్య, ఆర్. గీతామాధూరి, వి.పావని ప్రియలకు అభినందనలు తెలియజేశారు.

చీరాల ఇంజినీరింగ్ కాలేజీలో మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ చీరాల ఆధ్వర్యంలో స్థానిక చీరాల ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మానవ జన్మ తీసుకున్న వెంటనే లభించే సహజ హక్కులనే మానవ హక్కులు అని, 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన 30 ఆర్టికల్స్‌తో కూడిన యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ద్వారా జీవించే హక్కు, స్వాతంత్ర్య హక్కు, సమానత్వ హక్కు గౌరవంతో జీవించే హక్కులకు ప్రపంచవ్యాప్తంగా చట్టబద్ధత లభించినందున ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి.జగదీష్, చీరాల బార్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శి ఏ.రాజా సాల్మన్, సీనియర్ అడ్వకేట్ ఎ.రామకృష్ణా రెడ్డి, సైకాలజిస్ట్ శిక్షకుడు పి.అన్వేష్, పి.ఎల్.వి సామాజిక కార్యకర్త ఎస్.డి.మతీన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-సి ఎస్ పురం : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి తెలిపారు మండలంలోని శీలం వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన బుధవారం పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజన విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ భూములను స్వాధీనం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలం చాకిరాల గ్రామంలో శ్రీ మార్తేండేశ్వర స్వామి వారి దేవస్థానం, నకు సంబందించిన సర్వీస్ ఇనాం భూమి, సర్వేనెంబర్ 298/2 భూమిని పరిశీలిస్తున్న కనిగిరి తహసీల్దార్ ఎన్ జయలక్ష్మి, దేవదాయ శాఖ అధికారి నర్సింహబాబు, కనిగిరి మండల సర్వేయర్,, మండల రెవెన్యూ ఇనిస్పెక్టర్ సుధాకర్ విఆర్ఓ ప్రసాద్ లు పరిశీలించారు. ప్రస్తుత భూమి దేవదాయ శాఖ వారి వద్ద నుండి కౌలు అగ్రిమెంటు ద్వారా పంటలు వేసినట్లు అధికారులు తెలిపారు.

గృహ,వ్యవహారాల కమిటీ సమావేశంలో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర- ఒంగోలు : ఢిల్లీ లోని పార్లమెంట్ భవనంలోని కమిటీ హాల్‌లో గృహ మరియు వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో "పట్టణ తాగునీటిపై ప్రత్యేక ప్రాధాన్యతతో అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫార్మేషన్ పై సమీక్షించారు. సమావేశంలో కమిటీ సభ్యులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి వైఎస్ఆర్సిపి సెల్ ప్రధాన కార్యదర్శి తెల్లమేకల గాంధీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ నాగార్జునకు కోటి సంతకాల సేకరణ ప్రతులు అందజేయడం జరిగింది. కోటి సంతకాల సేకరణ చేసిన ప్రతులను సోమవారం మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త మెరుగు నాగార్జునకి జిల్లా వైయస్సార్సీపీ సేల్ ప్రధాన కార్యదర్శి తెలమేకల గాంధీ కార్యదర్శి సోమా శేషాద్రి, వైఎస్ఆర్సిపి టౌన్ నేత అధ్యక్షులు దొంతు సుబ్బరాయుడు,వైఎస్ఆర్సిపి కార్యకర్త శీలం శ్రీనివాసరావు తదితరులు అందజేశారు.

మలినేని కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై వర్క్ షాప్

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల కనుమళ్ళ గ్రామంలోని మలినేని ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ పై నాలుగు రోజుల వర్క్ షాప్ మరియు హ్యాకతోన్ కార్యక్ర మాలు టెక్నాలజీ సైబర్ సెక్యూరిటీ సంస్థ సుప్రజా ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. డాక్టర్ ఏ జీ కే మూర్తి మాట్లాడుతూ మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు ఇటువంటి వర్క్ షాపులు నిర్వహించడం ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోచ్చునని‌న్నారు. ఎస్ అండ్ హెచ్ హెచ్ ఓ డి వసుమతి, సి.ఎస్.సి హెచ్ ఓ డి ఇంచార్జ్ జ్యోతి, ఏవో పి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అరుగు స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలోని దర్శిగుంట పేట ఎస్సీ కాలనీలో ప్రభుత్వ స్థలం ఆక్రమణ విషయంలో అధికారుల ద ృష్టికి తీసుకెళ్లేందుకు మాజీ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కువ్వారపు యేసు రత్నం బుధవారం ఎంపీడీవో వి. ప్రతాపరెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు.

కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభం

కరణం వెంకటేష్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని వైఎస్సార్సీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణలో చీరాల నియోజకవర్గంలో సంతకాలు సేకరించిన పత్రాలను బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని తక్షణమే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడం మానుకోవాలన్నారు. చీరాల పట్టణంలో 27687,మండలంలో 21234, వేటపాలెంలో 14169 మొత్తం చీరాల నియోజకవర్గానికి ఇచ్చిన టార్గెట్ 60000కి గానూ 63100 సంతకాలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. వైఎస్సార్సీపీకి పని చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని రాబోయే రోజుల్లో కలసి కట్టుగా పనిచేసి జగనన్నను ముఖ్యమంత్రి చేద్దామని పిలుపిచ్చారు.రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయం నుండి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించగా పట్టణంలో ర్యాలీగా బయలు దేరి బాపట్ల వెళ్ళారు.

ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ పరిశీలకులు మోదుగుల బసవపున్నారెడ్డి ,చీరాల మండల పార్టీ అధ్యక్షులు బక్క అద్దంకి రెడ్డి, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు సాదు రాఘవ, చీరాల పట్టణ పార్టీ అధ్యక్షులు మేరీ బాబు, రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి, బొద్దు సుబ్బారావు, గవిని శ్రీనివాసరావు,బిట్రా శ్రీనివాసరావు,పృధ్వి ధనుంజయ్, బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, మాజీ వైస్ చైర్మన్ జైసన్ బాబు, కౌన్సిలర్లు కంపా అరుణ్, బత్తుల అనిల్, కోఆప్షన్ కబీర్, లీగల్ సెల్ అధ్యక్షులు రాజు వెంకటేశ్వర్ రెడ్డి, హచ్ రమేష్, చీరాల నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమానికి చేయూతనందించాలి

విశాలాంధ్ర - చీరాల : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో దివ్యాంగుల ఆత్మగౌరవం, హక్కుల సాధనకు దివ్యాంగుల పోరాట సమితి బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, హైమా హాస్పిటల్స్ అధినేత ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సుబ్బారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి దివ్యాంగుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సునీత అధ్యక్షత వహించారు.దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఏడు హామీల్లో దివ్యాంగుల సంక్షే మానికి సంబంధించిన అంశాలు ఆశాజనకమని తెలిపారు.ఎలాంటి షరతులు లేకుండా ప్రతి అర్హుడైన దివ్యాంగునికి నెలకు రూ.10,000 పెన్షన్ అందేలా ప్రభుత్వం చట్టబద్ధ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే నివేశ స్థలం లేనివారికి స్థలాలు, స్థలం ఉన్నా గృహం లేనివారికి ఇళ్ల నిర్మాణం చేస్తూ దివ్యాంగుల పునరావాసానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో నివాస స్థలాలు లేక ఇబ్బందులు పడుతున్న దివ్యాంగులు సోమవారం జరిగే ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో అర్జీలు సమర్పిస్తే, పరిశీలించి అర్హులందరికీ ప్రభుత్వం సహాయం అందించాలని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శారీరక పరంగా బలహీనులైనా, మానసిక ధైర్యం, ప్రతిభలో దివ్యాంగులు ఎవరికి తీసిపోరని, సమాజం వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారికి దివ్యాంగుల పోరాట సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, ఏ. బాబూరావు, శారీరక వికలాంగుల కార్యదర్శి మురళీమోహన్, సలహాదారు దత్తాత్రేయ, లార్డ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ ఆవుల కళ్యాణి, జనసేన దివ్యాంగ విభాగం అధ్యక్షుడు ఆదిశేషు, రిటైర్డ్ ఎంఈఓ హరిహరరావు, ఊర మస్తాన్ రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అన్నదాతలను ఆదుకోవాలని సీపీఐ, రైతు సంఘాల నిరసన

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల ఆధ్వర్యంలో అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద బుధవారం నిరసన, ప్రదర్శన తెలిపారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి ఏడీకి వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ సంతమాగులూరు మండల సమితి కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలతో పాటు కౌలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఈ వర్షాలు మెట్ట, మాగాణి పంటలపై తీవ్ర ప్రభావం చూపాయి. కూటమి ప్రభుత్వం ఆ సమయంలో హడావుడి చేసింది తప్ప...ఇప్పటి వరకు కూడా పంట నష్టం అంచనా వేసిన పరిస్థితి లేదు. ఇప్పటికే లక్షల్లో పెట్టుబడులు పెట్టిన రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు తడిసిన ధాన్యాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని రైతులు గగ్గోలు పెడుతున్నా. ఉదాసీనంగా వ్యవహరించడం అన్యాయం. ఈ విషయంలో ప్రభుత్వంతో ఏఎంసీ చైర్మన్లు, అధికారులు సమాలోచనలు చేసి, తడిసిన ధాన్యాన్ని తేమ శాతం చూడకుండా గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయాలని సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం. వ్యవసాయంలో నష్టపోయి, అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న రైతు, కౌలు రైతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా రైతు, కౌలు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపాలని సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో కోరుతున్నాం. రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అలాగే తడిసిన ధాన్యాన్ని తేమశాతం చూడకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు పత్తి, మిరప, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కోరారు. నియోజకవర్గ రైతు సంఘం, ఏఐటీయూసీ నాయకులు కేవీఎల్ ప్రసాద్, సంతమాగులూరు మండల సహాయ కార్య దర్శి మేకల రమణయ్య, శీను, ప్రసాద్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి

సీపీఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శ్యాముల్

విశాలాంధ్ర - చీరాల టౌన్ : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సిపిఐ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల శ్యాముల్ డిమాండ్ చేశారు. బుధవారం చీరాల ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గంలో రైతు సమస్యలను ఉద్ఘాటిస్తున్నట్లు చెప్పారు.పంటల ఉత్పత్తి వ్యయాలు పెరుగుతూ, మార్కెట్‌లో ధరలు రైతు సంక్షేమానికి తూట్లు పొడుస్తుందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు ప్రభుత్వమే నేరుగా గిట్టుబాటు ధరను ప్రకటించి కొనుగోలు చేయాలన్నారు. వ్యవసాయ రంగం స్థిరత్వానికి మౌలికమైనదన్నారు. ప్రస్తుతం మధ్యవర్తుల ఆధిపత్యం, మార్కెట్‌లో జరిగే అనిశ్చితులు రైతును నష్టస్థితికి నెట్టేస్తున్నాయని ఆరోపించారు. గిట్టుబాటు ధర విధానం కేవలం ఆర్థిక చర్య కాదదని రైతు జీవనానికి రక్షణ ఆవశ్యకత అని చెప్పారు. అధిక వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో చూస్తే బీడు పడిన పొలాలు, వాడిన పండ్లు, ముదరని పంటలు రైతు కడుపు తరుక్కుపోతుందన్నారు. ఎకరాకు 50వేల రూపాయల నష్టపరిహారం అందించాలన్నారు. పంట పెట్టుబడుల ఖర్చు పెరిగిన ఈ కాలంలో తక్కువ పరిహారంతో రైతు కోలుకోలేడనే సంగతి ప్రభుత్వం గుర్తించాలన్నారు. చీరాల,బాపట్ల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషించే నల్ల బర్లీ పొగాకు ఈ సీజన్ రైతుల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ధరలు పడిపోవడం, మార్కెట్లో కొనుగోలు నిలిచిపోవడం, స్వంత పెట్టుబడులు కూరుకుపోవడం ఇవన్నీ రైతుల్ని తీవ్ర సంక్షోభంలోకి నడుతున్నాయన్నారు. నష్టపరిహారంగా ఎకరాకు రూ.50 వేల హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోలు రైతు ఆర్థిక భద్రతకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థనిలదొక్కుకోవడానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డిఓ టి చంద్రశేఖర్ నాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల సిపిఐ కార్యదర్శి చిరుమల ప్రకాష్ బాబు,సిపిఐ సీనియర్ నాయకులు మేడ వెంకటరావు, మాజీ సర్పంచ్ ఊటుకూరి వెంకటేశ్వర్లు ,సిపిఐ చీరాల మండల కార్యదర్శి సైకం రాజశేఖర్, రామేశ్వర కుమార్ , కే ప్రసాద్, ఎస్ ముసలయ్య, వై శ్రీనివాసులు పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల నియోజకవర్గంలో అందమైన రహదారులు రూపుదిద్దుకోబోతున్నాయి.పంచాయతీ రాజ్ గ్రామీ ణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వీటి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. సుమారు 10 కోట్ల రూపాయల నిధులు వీటి కోసం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు.బాపట్ల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తాను చేసిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృతజ్ఞతలు తెలిపారు. కర్లపాలెం మండలం నాగరాజు పాలెం రహదారికి ఒక కోటి 78 లక్షలు, పొన్నూరు- చందోలు జడవల్లిని కలిపే రహదారి నిర్మాణానికి ఒక కోటి 47 లక్షలు, రేపల్లె ఖాజీ పాలెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి కొత్తపాలెం వయా పరిశావారిపాలెం రోడ్డుకు ఒక కోటి 27 లక్షలు, తారకరామా ఎస్టీ కాలనీ నుండి కర్లపాలెం ఎం.వి.రాజుపాలెం రోడ్డుకు ఒక కోటి 43 లక్షలు, 52 లక్షలు మంజూరైనట్లు వివరించారు. నియోజ కవర్గంలో 20 కిలోమీటర్ల మేర రహదారులకు సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.

12 పెన్షనర్స్ సమస్యలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పెన్షనర్స్ సమస్యలపై బాపట్లలో అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు చెప్పారు. సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో పెన్షనర్స్ సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు తెలిపారు. సమస్యలపై ఈ నెల 12వ తేదీన పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపం నందు అవగాహనా సమావేశం జరుగుతుందని జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ శీలా తెలిపారు.బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి, సూపరింటెండెంట్ ఆనందరావు, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్, జాయింట్ సెక్రెటరీ పీటా సారథి, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు రుక్మదరరావు బాపట్ల స్పర్శ్ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఛాంపియన్ షిప్‌గా వ్యవసాయ కళాశాల

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తిరుపతిలో జరిగిన ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర కళాశాలల క్రీడలు, సాహిత్య సాంస్కృతిక పోటీలలో బాపట్ల వ్యవసాయ కళాశాల సాంస్కృతిక బాలికల క్రీడలు రెండు విభాగాలలోనూ రెండు ఓవరాల్ ఛాంపియన్ షిప్పులను సాధించినట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. యూనివర్సిటీ స్థాయిలో మొత్తం 19 కళాశాలలు పాల్గొన్నారు. మొత్తం 13 ఈవెంట్లలో జరిగిన ఈ పోటీలలో 33 పాయింట్లు సాధించి తమ విద్యార్థులు ఈ ఘనతను సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ యాక్టివిటీస్ ఆఫీసర్ ఇంచార్జి డాక్టర్ ఎం.శ్రీరేఖ విజేతలైన విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధిపై జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని చాత్రగడ్డ, కామరాజుగడ్డ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ విత్తనాలు ఎంపికలో రైతులు జాగ్రత్త లు పాటించాలనీ, విత్తన శుద్ధి ముఖ్యమని దాని కొరకు ట్రైకోడెర్మా విరిడి మందును 10 గ్రాములు ను కేజీ విత్తనానికి మినుము, పెసరలలో కలపాలని సూచించారు. భువనేశ్వరి, మరియు రైతులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా బాచిన నియామకం

విశాలాంధ్ర - జెపంగులూరు : ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారత కేంద్ర ప్రభుత్వం తరఫున వాజ్యాలు వాదించేందుకు, జె. పంగలూరు గ్రామానికి చెందిన బాచిన హనుమంతరావును కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమించింది. ఈ పదవి మూడేళ్ల పాటు ఉంటుంది. బాచిన హనుమంతరావు గతంలో హైకోర్టు న్యాయవాద సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు, పలు నేషనలైజ్డ్ బ్యాంకులకు ప్యానెల్ అడ్వకేట్‌గా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన సందర్భంగా హనుమంతరావును జాగర్లమూడి పాలెం గ్రామజాగర్లమూడి పాలెం నాయకులు ప్రజలు అభినందనలు తెలిపారు.

సీఎం, ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం జిల్లాగా ప్రకటించడానికి కృతజ్ఞతగా మండలంలోని గనివానిపాడులో బుధవారం సాయంత్రం టీడీపీ నాయకులు సీఎం చంద్రబాబు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇలా ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మండల టీడిపి అధ్యక్షుడు ఏం. బాబురావు ,తెలుగు యువత నాయకులు పెరికేసుకుదేవ్, మువ్వా కాటమరాజు తాసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ,వెంకట్ నారాయణ పారా వెంకటేశ్వర్లు, శ్రీను ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దోర్నాల ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన ఆర్ఎం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ ను బుధవారం ఒంగోలు ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ స్థలాన్ని పరిశీలించి, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలియజేశారు, ఆర్టీసీ బస్టాండ్‌కి 51 సెంట్లు కేటాయించినట్లు తెలిపారు. 51 సెంట్లు స్థలాన్ని కొలతలు వేసి, స్థలాన్ని ఆర్టీసీకి కేటాయించారు. మార్కాపురం డిఎం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లకు ఎఎన్ ఆర్ సంస్థ ట్యాక్స్ వసూలు

విశాలాంధ్ర -తాళ్లూరు: పట్టా పొలాల్లో స్వంత అవసరాల కోసం మట్టిని తీసుకువెళ్తున్న రైతుల నుండి ఎ ఎన్ ఆర్ సంస్థ టోల్ ట్యాక్స్ వసూలుకు ప్రయత్నించటంతో రైతులకు సంస్థ నిర్వాహకులకు వాదులాట జరిగింది. దీంతో నాగంబొట్ల పాలెం సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని సుబ్బయ్య విషయాన్ని తహసీల్దార్ బివి రమణారావు దృష్టికి తీసుకువెళ్లారు. ఉమ్మడి భూమి తిప్పబీడులో దశాబ్దాలుగా మట్టిని తోలుకుంటున్నారని లా ఎవరూ ఆపలేదని తహసీల్దార్‌కు తెలిపారు. స్పందించిన తహసీల్దార్ సంస్థ పూర్తి బయోలా ను తీసుకుని తహసీల్దార్ కార్యాలయానికి రావాలని సంస్థ నిర్వాహకులను ఫోన్‌లో కోరారు. ఇంటి నిర్మాణాలను మట్టిని తోలుతుంటే చలానా వేయటం ఎమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, సోమా అందజేయులు, విఆర్ఓలు రమణా రెడ్డి, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

శ్యాందర్శన జన్మదిన వేడుకల్లో కదిరి బాబురావు



విశాలాంధ్ర-సి ఎస్ పురం : సియస్ పురం గ్రామానికి చెందిన సంగిశెట్టి సురేష్ కుమారుడు శ్యాందర్శన్ జన్మదినం సందర్భంగా బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి కోయిలపాడు ఉపసర్పంచి టి బాబురావు సంగిశెట్టి రమేష్ సంగిశెట్టి శ్రీనివాసులు ఎస్సీ నాయుడు మధు సూరి తదితరులు పాల్గొన్నారు.